

జనగామ : వడ్లకొండ ప్రచారంలో పాల్గొన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులు

- కొమ్మూరి వెంట రౌడీలు, హంతకులు తిరుగుతున్నారు
- జనగామలోనే ఉంటా.. ప్రగతి భవన్‌కు వెళ్లి నిధులు తెస్తా..
- ఆశీర్వదిస్తే ఇంజినీరింగ్, నర్సింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు తీసుకొస్తా
- బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- జనగామ మండలంలో ఎన్నికల ప్రచారం
- ఘనస్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు

## రౌడీలు, గూండాలకు

# జనగామలో స్థానం లేదు

జనగామ రూరల్, నవంబర్17: రౌడీలు, గూండాలకు జనగామలో స్థానం లేదని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రౌడీరాజ్యం వచ్చే అవకాశం ఉందని బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని వడ్లకొండ, పెద్దపహాడ్, గోపరాజుపల్లి గ్రామాల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మ, కోలాటం ఆటలు, ఒగ్గుడోలు దెబ్బలు, డప్పుల మోతలు, బోనాలు, బతుకమ్మలు, మంగళహారతులతో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఎక్కడ చూసినా మహిళలు ముందుండి పల్లాను అక్కున చేర్చుకున్నారు. ప్రతి గడపకు తిరుగుతూ ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ అమ్మ కారు గుర్తును మరిచిపోవద్దు అని సూచించారు. అనంతరం పల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి చుట్టు రౌడీలు, హంతకులు తిరుగుతున్నారని, రేవంత్ రెడ్డి చెప్తే వినడానికి జనగామ ప్రజలు సిద్ధంగా లేరని, ఆయన మాట్లాడుతుంటే ప్రజలు సభనుంచి బయటకు వెళ్తున్నారని గుర్తుచేశారు. జనగామ యువతకు ఉపాధి కల్పించేందుకు ఇక్కడ ఇండస్ట్రియల్ కారిడార్ పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. దీంతోపాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, పామాయిల్ ఇండస్ట్రి, నర్సింగ్, పాలిటెక్నిక్, పారామెడికల్ కళాశాలలను నిర్మిస్తామన్నారు. ఇక్కడే అనేక పరిశ్రమలు నెలకొల్పేందుకు పాటుపడుతానన్నారు. ప్రతి గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న కథలు నమ్మేస్థితిలో ప్రజలు లేరన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు మంజూరు చేస్తామని తెలిపారు. ఎన్నికలు పూర్తికాగానే గొల్లకుర్మలకు గొర్రెల యూనిట్లు, పింఛన్లు వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. అర్హులైనవారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. అవసరం అయిన చోట మరిన్ని నిధులు మంజూరు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. నిధులు లేకుంటే తనసొంత డబ్బులతో గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాన్నారు. గ్రామాల్లో క్రీడామైదానాలు ఏర్పాటుకు తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఇక్కడ దండిగా ధాన్యం, పాల ఉత్పత్తి బాగా ఉందని, వాటికి మరింత ప్రోత్సహిస్తామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి దమ్ముంటే అభివృద్ధిలో పోటీపడాలని, లోకల్, నాన్ లోకల్ కాదన్నారు. ప్రతి గ్రామం బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని, 50 వేల మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బక్క నాగరాజు యాదవ్, మండల శ్రీరాములు, గాడిపల్లి ప్రేమలతారెడ్డి, డాక్టర్ రాజమౌళి, జనగాం వీరేందర్‌రెడ్డి, దర్మాసంతోష్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, ఎంపీపీ మేకల కలింగరాజు, జడ్పీటీసీ నిమ్మతి దీపిక, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరి గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చినబోయిన రేఖ, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, సర్పంచుల, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాళ్లు బొల్లం శారద, బీఆర్ఎస్ కార్యదర్శులు నిమ్మల స్వామి, ఎడ్ల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు నామాల భాస్కర్, గుండ్లపల్లి రవి, నక్క సత్యనారయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చేర్యాల మండలం చిట్యాలలో ప్రచారం చేస్తున్న పల్లా అనురాగ్‌రెడ్డి

# కేసీఆర్ పాలనలో పల్లెలు అభివృద్ధి

చేర్యాల, నవంబర్ 17 : సీఎం కేసీఆర్ పాలనలో పల్లెలు అభివృద్ధి చెందాయని బీఆర్ఎస్ యువ నాయకుడు పల్లా అనురాగ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్యాల, దానంపల్లి, దొమ్మాట గ్రామాల్లో అనురాగ్‌రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ విన్నూతమైన పథకాలు ప్రవేశపెట్టి పటిష్టంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు చేసే అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మొద్దన్నారు. ప్రజలకు మేలు చేసే బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇప్పటికే చేర్యా ల రెవెన్యూ డివిజన్‌పై సీఎం కేసీఆర్‌తో స్పష్టమైన హామీ ఇప్పించారని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కరుణాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉల్లెంగల ఏకానందం, సర్పంచులు ఎర్రవెల్లి రామ్మోహన్‌రావు, గాలిపల్లి సుభాషిణి, ఎంపీటీసీ సులోచనాశ్రీనివాస్‌రెడ్డి, వినోదాచుక్కారెడ్డి, ఉపసర్పంచ్ లత, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బొడిగం మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రాచకొండ కనకయ్య, శ్రీరాములు, ఏర్పుల చంద్రం పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ బహిరంగ సభకు భారీ బందోబస్తు



మాట్లాడుతున్న సీపీ శ్వేత

చేర్యాల, నవంబర్ 17 : నేడు చేర్యాల పట్టణంలో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత తెలిపారు. శుక్రవారం చేర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ బహిరంగ సభాస్థలిని పోలీస్ అధికారులతో కలిసి సీపీ పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కల్యాణి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బందోబస్తుపై పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. సభకు వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పోలీసుల సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. వాహనాలను పార్కింగ్ ప్రదేశాల్లో పార్కు చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీలు శ్రీనివాస్‌రావు, ఎన్.మల్లారెడ్డి, రామచంద్రరావు, సుభాష్‌చంద్రబోస్, ఏసీపీలు సతీశ్, రమేశ్, చంద్రశేఖర్, రవీందర్‌రాజు, సురేందర్ రెడ్డి, సీఐలు సత్యనారాయణరెడ్డి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రఘుపతిరెడ్డి, ఎస్సై భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ శ్వేత

**పార్కింగ్ స్థలాలు..**

- జనగామ, మద్దూరు, ముస్త్యాల, బచ్చన్నపేట, తరిగొప్పుల తదితర గ్రామాల వైపు నుంచి వచ్చే వాహనదారులను తహసీల్దార్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో పార్కు చేసుకోవాలి.
- కొమురవెల్లి, కిష్టంపేట, చేర్యాల పట్టణం మీదుగా తదితర గ్రామాల వైపు నుంచి వచ్చే వాహనదారులను మనో చేతన ఆశ్రమం పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో పార్కు చేసుకోవాలి.
- వీఐపీలు జూనియర్ కాలేజ్ వెనుక ఉన్న ఖాళీ ప్రదేశంలో పార్కు చేసుకోవాలి.

**వాహనాల దారి మళ్లింపు..**

- నేడు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 7 గంటల వరకు ట్రాఫిక్ డైవర్షన్ చేస్తారు.
- జనగామ నుంచి సిద్దిపేట వెళ్లే వాహనదారులు ముస్త్యాల-మద్దూరు- ధూళిమిట్ట-నంగునూరు నుంచి వెళ్లాలి.
- జనగామ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనదారు వీరన్నపేట-చుంచనకోట-బచ్చన్నపేట-పడమటి కేశవాపురం గ్రామం మీదుగా హైదరాబాద్ వెళ్లాలి.
- సిద్దిపేట నుంచి జనగామ వెళ్లే వాహనదారులు సిద్దిపేట పట్టణం రంగదాంపల్లి చౌరస్తా-రాజగోపాలపేట-సముద్రాల-హుస్నాబాద్ వైపు నుంచి జనగామ వెళ్లాలని సీపీ శ్వేత సూచించారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ యూత్ నాయకులు

చేర్యాల, నవంబర్ 17 : జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ మరో షాక్ తగిలింది. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు కౌన్సిలర్ ఆడెపు నరేందర్ ఆధ్వర్యంలో వెలుగల వారి కాలనీకి చెందిన 150 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. చేర్యాల వీరభద్ర సినిమా టాకీస్ ఏరియా ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షుడు నర్సింగరావు, ఉపాధ్యక్షుడు అశోక్, క్యాషియర్ భానుచందర్‌తో కలిసి 50 మంది ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ గుర్జకుంట గ్రామ అధ్యక్షుడు కాశెట్టి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు ఆడెడపు నర్సవ్వ, కమలాకర్‌రెడ్డి, బొమ్మగాని బాలమణి, శ్రీరాములు, ముఖ్యనాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరివారికి పల్లా రాజేశ్వర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్‌కు గ్రామానికి చెందిన సీపీఎం గ్రామ కార్యదర్శి ఆగంరెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. చేర్యాల మండలంలోని అర్జునపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు సింగపాకి కనకసేన, బరుగు రమేశ్, బైతి తిరుపతి, సాయినిబాబు, పుల్లోజు నవీన్, సింగపాకి యాదగిరి, కొల్పుల సంపత్, రేపాక పోషయ్య, గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు ఎలికట్టె రాజు, యూత్ అధ్యక్షుడు బైతి రమేశ్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారికి మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.

**బీఆర్ఎస్‌లో చేరిన యూత్ నాయకులు..**

చేర్యాల పట్టణానికి చెందిన స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధి, యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆకుల నరేశ్ గౌడ్ ఆధ్వర్యంలో 150 మంది కాంగ్రెస్ యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, పల్లా అనురాగ్‌రెడ్డి బీఆర్ఎస్ చేరిన యువకులు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు కొక్కుల నేత్ర, బాబు, పాపియార్ రాకేశ్, బస్వరాజు అజయ్, పాపిగారి నరేశ్, బొంగోని అవినాశ్, బస్వరాజు అజయ్, మహ్మద్ ఆరీఫ్, మొగల అనుదీప్‌రెడ్డి, సురేశ్, రాహుల్, సాయికుమార్, భార్గవ్, ఇమ్రాన్‌ఖాన్, కరుణాకర్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన చేర్యాల పట్టణంలోని వెలుగల కాలనీవాసులు



బీఆర్ఎస్‌లో చేరిన చేర్యాల ఆదర్శ ఆటో యూనియన్ నాయకులు

**WALK-IN INTERVIEW**

**Fusion Hyundai,** authorized dealer for Hyundai cars requires the following:

| Designation | Experience | No. of Posts | Location |
| --- | --- | --- | --- |
| Sales Manager | 5 Years | 1 | Siddipet |
| Sales Consultants | 2 Years | 4 | |

Walk-in for an interview with your resume & passport size photo on **18th Nov.** between 11 AM and 5 PM at:

**FUSION HYUNDAI**

Sy.No. 197/1, Beside Maruti Suzuki showroom, Hyderabad-Karimnagar Highway Ponnal, Siddipet, Telangana-502277.

Call: 9100900619/9154819290,

Email: Hr@fusionhyundai.com